www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 25 డిసెంబర్ 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

## వైద్యసేవలకే ప్రభుత్వం ప్రాధాన్యత

ప్రజాశక్తి-మామిడికుదురు

ఆరోగ్య కార్డులు పంపిణీచేస్తున్న ఎంఎల్ఎ

పేదలకు వైద్య సేవలు చేరువచేయడంపై ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. అప్పనపల్లి లో ఆదివారం సరి కొత్త ఫీచర్లతో తయారైన ఆరోగ్య స్మార్ట్ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఆరోగ్య శ్రీ ద్వారా నిర్వహించే సేవలను రూ.25లక్షలకు పెంచడం పేదలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎంఎల్ఎ అన్నారు. కార్యక్రమంలో పిఎసి ఛైర్‌పర్సన్లు యువివి. సత్యనారాయణ, బొరుసు నరసింహమూర్తి, పిచ్చుక చిన్న, గెడ్డం వెంకటేశ్వరరావు, కొమ్ముల రాము, తులా గోపాలకష్ణ, మండలపరిషత్ పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 'జెఎన్-1'పై అప్రమత్తం

- బెంబేలెత్తిస్తున్న కోవిడ్ కొత్త వేరియంట్
- క్రమేపీ పెరుగుతున్న కేసులు
- ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

గత మూడేళ్ల గా ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ భారత దేశంలోనూ తన పంజా విసిరి లక్షలాది మంది మృత్యువుకుకారణమైంది. కరోనా పేరు వింటేనే ప్రజలు భయపడిపోయే విధంగా 2019 నుంచి 21 వరకు తన ప్రతాపాన్ని చూపించింది.

### రూపాంతరం మార్చుకుంటూ..

మొదటిలో ఆల్ఫా, బీటా, డెల్టా, ఒమిక్రన్ ల విజంభించి అనంతరం సద్దుమణిగింది. ఇది ఉనికిని కోల్పోయింది అనుకుంటున్నా మళ్లీ కరోనా వైరస్ రూపాంతరం చెంది ఈ ఏడాది కొత్తగా జెఎన్ 1 రకంగా విజంభిస్తోంది. బిఎ 2.86 రకానికి చెందిన ఈ వైరస్ క్రమక్రమంగా విస్తరిస్తూ భారతదేశంలో ఇప్పటి వరకు 752 కేసులు నమోదయ్యాయి. మొదటి కేసు కేరళలో గుర్తించిన జెఎన్ 1 కరోనా వైరస్ క్రమక్రమంగా విస్తరించింది. ప్రస్తుతం ఎపిలో ఏడు కేసులు నమోదు అయ్యాయి. వేగంగా విస్తరిస్తున్న ఈ వైరస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వద్దులు 60 ఏళ్ల పైబడిన వారు ఈ వైరస్ బారిన పడే అవకాశం ఉందంటున్నారు. జనం అధిక సంఖ్యలో గుమిగూడి ఉండరాదని, మాస్కులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. శీతాకాలంలో జలుబు దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులు కలుగచేసే వైరస్లలో ఇన్ ఫ్లూయంజా వైరస్ ఎక్కువ మందికి సోకుతూ ఉంటుంది. కరోనా వైరస్ 2019 చివరిలో పొందిన కొన్ని జన్యుపరమైన మార్పుల వల్ల కోవిడ్



మారణ హోమాన్ని సష్టించింది. 3 సంవత్సరాల్లో కోట్లాదిమందికి సోకింది. లక్షలాది ప్రాణాలను తీసింది.

కరోనావైరస్... 2021 లో తీవ్ర మారణాంతకమైన డెల్టా రకంగా ప్రపంచమంతా విలయాన్ని, సష్టించింది. 2021 నవంబర్ లో జన్యుపరమైనమార్పులతో విపరీతంగా పెరిగి ఒమిక్రాన్ రూపం దాల్చింది. అయితే ఒమిక్రాన్ రకం కరోనావైరస్ తీవ్రమైన వ్యాధిని కలుగజేసే శక్తిని పోగొట్టుకుంటూ 2019 నాటి రూపానికి చేరే దిశగా పెద్ద వెనుకడుగు. ఒమిక్రాన్ రకం తేలిక పాటి జబ్బుని మాత్రమే కలుగ చేస్తుంది. దాంతో కోవిడ్ ఇబ్బందులు చాలా వరకు తగ్గి పోయాయి. కరోనా వైరస్ జన బహుళ్యంలో విస్తృతంగా వ్యాపించడం వల్ల మానవాళి జీవితంలో భాగంగా మారిపోయింది. అందువల్లనే, తేలికపాటి జలుబు కలుగ చేస్తూ లేదా మొత్తంగా ఏ లక్షణాలు లేకుండా కూడా సమాజంలో వ్యాపిస్తూ ఉంటుంది.

### వేరియంట్‌ను ఆగష్టులో గుర్తించారు

యూరప్ దేశమైన లక్సెంబర్గ్ లో ఈ ఏడాది ఆగస్టు 25న మొదటిసారిగా జెఎన్-1 కరోనా వైరస్ ఒమిక్రాన్ రకపు బిఎ 2.86 యొక్క ఉప వేరియంట్ ని గుర్తించారు. ప్రస్తుతం ఇది ప్రపంచవ్యాప్తంగా వ్యాపిస్తున్నది. ఇది ప్రధానంగా తేలికపాటి జలుబునికలుగజేస్తుంది.

### జెఎన్-1 వైరస్ లక్షణాలు

జెఎన్-1 కరోనా వైరస్ సోకడం మూలంగా ముక్కు కారడం, గొంతు నొప్పి, దగ్గు, జ్వరం, వళ్ళు నొప్పులు వంటి లక్షణాలు ఉంటాయి. ఎక్కువ మందిలో ఈ లక్షణాలు నాలుగైదు రోజులకు మాత్రమే పరిమితం అవుతాయి. అయితే వయోవృద్ధులు, ఇతర దీర్ఘకాలిక అనారోగ్యాలు ఉన్నవారికి, డయాలసిస్ పేషెంట్స్, షుగర్ వ్యాధిగ్రస్తులు, ఆస్త్మా వ్యాధిగ్రస్తులు, కాన్సర్ రోగులకు జెఎన్-1 రకం కరోనావైరస్ ఇన్ఫెక్షన్ సంక్లిష్టంగా మారే అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఈ వర్గాలకు చెందినవారు తగిన జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. బయటికి వచ్చినప్పుడు, ఎక్కువ సంఖ్యలో జనం చేరే చోటకు వచ్చినప్పుడు మాస్క్ ను తప్పనిసరిగా ధరించాలని చెబుతున్నారు.

### మాస్క్ ధరించాలి

జెఎన్-1 రకం కరోనావైరస్ పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలి. వయోవృద్ధులు, దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలు ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి. బయటికి వచ్చినప్పుడు, ఎక్కువ సంఖ్యలో జనం చేరే చోటకు వచ్చినప్పుడు మాస్క్‌ను తప్పనిసరిగా ధరించాలి. పండుగలు, వేడుకలను ఇంట్లోనే చేసుకోవాలన్నారు.

-డాక్టర్ యనమదల మురళీకృష్ణ, ఎండి

## సమస్యలు పరిష్కరించని సిఎం జగన్

### చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్షా ఉద్యోగులు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

చెవిలో పువ్వులతో ఎస్ఎస్ఎ ఉద్యోగుల ర్యాలీ

తమ సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని చెప్పిన సిఎం జగన్ నాలుగున్నరేళ్లు గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని సమగ్ర శిక్షా ఉద్యోగులు ఆవేదన వ్యక్తంచేశారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఎయిమ్స్ కళాశాల్లోని జిల్లా కార్యాలయాల ప్రాంగణంలో రాష్ట్ర జెఎసి పిలుపు మేరకు నిరవధిక ఎస్ఎస్ఎల సమ్మె ఆదివారం ఐదో రోజుకు చేరుకుంది.ఈ సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ మరియు పార్ట్ టైమ్ ఉద్యోగులు పాల్గొన్నారు. సమగ్ర శిక్షా అభియాన్ లో పని చేస్తున్న అన్ని రకాల ఉద్యోగులను రెగ్యులైజ్ చేస్తామని చెప్పి తీరా సిఎం అయ్యాక చెవిలో పువ్వులు పెట్టి మోసం చేశారని ఎస్ఎస్ఎ ఉద్యోగులు జెఎసి ఆవేదన వ్యక్తంచేసింది. ఇప్పటికైనా తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సి వర్తింప చేయాలని, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనకు ముందుగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం నుంచి వచ్చిన ఎస్ఎస్ఎ ఉద్యోగులు చెవిలో పువ్వు పెట్టుకుని మాజీ సిఎం వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహానికి వినతిపత్రం అందించి, ర్యాలీ నిర్వహించారు. వీరికి సిఐటియు జిల్లా కార్యదర్శి దుర్గా ప్రసాద్, ఎస్‌టియు, యుటిఎఫ్, ఎంఇఒల సంఘాలతో పాటు కార్మిక సంఘాలు సంఘీభావం తెలిపాయి. ఈ నిరసనలో సిఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

## దాత సాయంతో భవిత కేంద్రం అభివృద్ధి

ప్రజాశక్తి-మండపేట

ఏడిద రోడ్డులో జూనియర్ కళాశాల ఆవరణలో భవిత కేంద్రం

ప్రత్యేక అవసరాల చిన్నారుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాన్ని దాత సాయంతో అభివృద్ధి చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏడిద రోడ్డులోని జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రం కొన్నేళ్లుగా గోడలు బీటలు వాలిపోవడంతో పాటు గ్రౌండ్ ఫ్లోర్ పాడై బయట ఉండే వరండాకు రక్షణ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారుతుండడం, కొన్ని వస్తువులు చోరీకి గురవుతున్న నేపథ్యంలో ఇక్కడ పనిచేసే ఉద్యోగులు, అధికారులు ప్రభుత్వానికి అనేకమార్లు మొరపెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం, అధికారులు ఇక్కడి సమస్యలను పెడచెవిని పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న మండపేటకు చెందిన దాత భవిత కేంద్రం అభివద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందించాడు. ఫ్లోరింగ్ వేయించడంతోపాటు బీటలు వాలిన గోడలకు మాకు తదితర వాటిని అమరచడంతోపాటు వరండా చుట్టూ ఏర్పాటు చేసి ప్రతిష్టమైన రక్షణతో పాటు అందమైన పెయింట్లతో భవిత కేంద్రాన్ని ఎంతో చక్కగా అమర్చాడు. దీంతో ప్రత్యేక అవస రాలు చిన్నారులు, చిన్నారులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ కేంద్రానికి మండపేట చుట్టుపక్కల నుంచి 20 మంది చిన్నారులు వస్తుండగా పదిమంది హోమ్ బేస్ట్ గా ఉండగా మండలం మొత్తం 111 మంది చిన్నారులు ఉన్నారు.

## ఉత్సాహంగా దీప్తి కళాశాల ఫెస్టివల్

ప్రజాశక్తి-మామిడికుదురు

దీప్తి జూనియర్ కళాశాల యూత్ ఫెస్టివల్ 2023 ఆదివారం ఉత్సాహంగా సాగింది.. మామిడికుదురు దీప్తి ఇంటర్ విద్యార్థుల వీడ్కోలు ఉత్సవాలను జె-ఫెస్ట్ 2023 పేరుతో స్థానిక జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొలుత విద్యా సంస్థల చైర్మన్ డివివి.సత్యనారాయణ, అధ్యాపకులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. తర్వాత జూనియర్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన, సెమినార్ అంశాల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఎ.నాగశిరీష, పి.నీరజ, ఎన్.అంకిత, ఎస్.శ్రీజలకు బహుమతులు అందజేశారు. అలాగే కబడ్డీ, ఖోఖో పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన మొత్తం 16 మందికి బహుమతులను అందచేశారు. తర్వాత ఇటీవల బ్రెయిన్ ఫీడ్ అవార్డు పొందిన ఛైర్మన్ డివిఎస్‌ను విద్యార్థులు సన్మానించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శన చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పలువురు ప్రసంగించారు ఈ కార్యక్రమంలో అడబాల ఈశ్వరరావు, విప్పర్తి కోటేశ్వరరావు, గుబ్బల ఏడుకొండలు, వీరా కొండలరావు, కడలి మురళి శ్రీనివాస్, జి.సుజాత, ప్రసన్న తతదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దీప్తి కళాశాల ఛైర్మన్ సత్యనారాయణ

వెంకన్న బాబును సన్మానిస్తున్న ఎంఎల్‌సి తోట

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

రైతు సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. ఆదివారం కపిలేశ్వరపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ వద్ద గ్రామానికి చెందిన పెంటపాటి వెంకన్న బాబు కపిలేశ్వరపురం పిఎసిఎస్ ఛైర్‌పర్సన్‌గా నియమితులయ్యారు.

ఈ సందర్భంగా నిర్వహించిన పదవీ స్వీకార కార్యక్రమంలో ఎంఎల్‌సి తోట ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సొసైటీ త్రిసభ్య కమిటీలో ఇంతవరకు ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే ఉండగా ఛైర్‌పర్సన్‌గా వెంకన్న బాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ వెంకన్న బాబును ఎంఎల్‌సి తోట సన్మానించి అభినందించారు. సొసైటీ అభివద్ధికి, రైతు సంక్షేమానికి, కషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, దుర్గారావు, ఎంపిటిసి సభ్యుడు శీలం భాస్కరరావు, వైసిపి నాయకులు పుట్టా కృష్ణ బాబు, కట్ట మురళీకష్ణ, పీతల బంగారం, మద్రివాడ సూరిబాబు, సలాది అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

### కార్టూ'నిజం'



నిరుద్యోగ దినోత్సవ శుభాకాంక్షలు సార్!!!

## కొవ్వొత్తులతో అంగన్‌వాడీల ర్యాలీ

ముమ్మిడివరంలో కొవ్వొత్తులతో అంగన్‌వాడీల ర్యాలీ

ప్రజాశక్తి-యంత్రాంగం

డిమాండ్ల సాధన కోసం అంగన్‌వాడీలు చేస్తున్న సమ్మె ఆదివారం నాటికి 13వ రోజుకు చేరింది. కొవ్వొత్తులతో అంగన్‌వాడీలు ర్యాలీలునిర్వహించి నిరసన తెలిపారు. ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు. **మండపేట** కనీస వేతనం రూ.26 ఇవ్వాలని, గ్రాట్యుటీ అమలు, తదితర సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె ఆదివారానికి 13 వ రోజుకు చేరింది. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదరి కె.కృష్ణవేణి మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు బద్దలు కొట్టడం దారుణమన్నారు. ప్రభుత్వ నిరంకురశ వైఖరికి తగిన మూల్యం తప్పక చెల్లించుకుంటుందన్నారు. ఎన్నికల హామీలలో భాగంగా తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానన్న సిఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టు కోవాలన్నారు. ప్రభుత్వం దిగచ్చే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. అంగన్‌వాడీలతో కలిసి సాయంత్రం కొవ్వొత్తులతో నిరసన తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో మండపేట ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ బేబీ, ఆదిలక్ష్మి, సిహెచ్.రాణి, మంగాదేవి, జానకి, అనంత, దేవకి, దుర్గా, వజ్రం, కుమారి, నాగలక్ష్మి, కమల, సత్యవేణి, పద్మ, నూకరత్నం తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం.** అంగన్‌వాడీ వర్కర్లు న్యాయమైన డిమాండ్ల కోసం 13 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గపు చర్యగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఆవరణ లో ప్రాజెక్టు పరిధిలో అంగన్ వాడి వర్కర్ల నిరసన దీక్షలకు ఆదివారం దుర్గా ప్రసాద్ సంఘీభావంగా దీక్షలో పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వొత్తుల ర్యాలీ నిరసన శిబిరం నుండి కాశి వాని తూము సెంటర్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాడి తీరుతాం - సాధించి తీరుతాం అంటూ అంగన్‌వాడీలు నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు. కొవ్వొత్తుల ర్యాలీలో ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులతో పాటు కెవివి.సుబ్బలక్ష్మి, వి.యశోద దేవి, ఎం.విజయలక్ష్మి, వి.సత్యవతి, ఎస్.కనక దుర్గా, బి.నాగరత్నం, అనంత రమాదేవి, మల్లీశ్వరి, విజయకుమారి, జి.మంగాయమ్మలతో పాటు అంగన్ వాడి కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** అంగనవాడీ వర్కర్లు సమ్మెలో భాగంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నా లో సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరామ్, అంగనవాడీ జిల్లా కార్యదర్శి ఎం .దుర్గమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వీరలక్ష్మి పాల్గొన్నారు. రామచంద్రపురం, కె.గంగవరం, మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీలు సమ్మెలో పాల్గొని నిరసన తెలిపారు.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రఘురాం మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నిమ్మరసం ఇచ్చి ఆదివారం అంగన్‌వాడీలు చేసిన దీక్షలను విరమింపజేశారు. సమ్మెలో అంగనవాడీ జిల్లా సభ్యులు వాసంశెట్టి సూర్యకుమారి, మండలఅధ్యక్షులు విజయలక్ష్మి, శ్రీదేవి, సెక్టర్ లీడర్స్ జహీరా, దుర్గ, వెంకటరత్నం, ఈ.గోంతి దేవి, వీర వేణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకుండా నిర్బంధాలతో సమ్మెను అణిచివేయాలని ప్రయత్నం చేస్తుందని దీనికి రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని అంగన్వాడీలు హెచ్చరించారు. ఆదివారం అంగన్‌వాడీలు అమలాపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం చేయాలని అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారించాలన్నారు. కోసంఎన్ని నిర్బంధాలు ఎదురైనా సమ్మెను చేస్తామని వారు తెలిపారు. సమ్మె శిబిరంలో పి.అమూల్య, విజయ, రత్నకుమారి, మణిమాల, దైవకప ,బేబీ గంగారత్నం, ఐసిడిఎస్ ప్రాజెక్టుకు పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు. **మామిడికుదురు** అంగన్ వాడీ వర్కర్స్ చేపట్టిన నిర్వదిక సమ్మె 13వ రోజు ఆదివారం కొనసాగింది. ప్రభుత్వమొండి వైఖరిని నిరసిస్తూ మామిడికుదురు సెంటర్ లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. మండల యు. టి. ఎఫ్. నాయకులు ర్యాలీ మద్దతు తెలిపారు.

మండపేటలో కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసనలో పాల్గొన్న కె.కృష్ణవేణి

రామచంద్రపురంలో అంగన్‌వాడీల ధర్నా

అమలాపురంలో అంగన్‌వాడీల నిరసన

మామిడికుదురులో కొవ్వొత్తులతో అంగన్‌వాడీల నిరసన, మద్దతు తెలుపుతున్న యుటిఎఫ్

కార్యక్రమంలో రాణి తదితరులు

## యోగాపై శిక్షణ

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో ఆడుదాం ఆంధ్రాలో కార్యక్రమంలో భాగంగా యోగా కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ముఖ్యఅతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండపేట పట్టణానికి చెందిన యోగా గురువులు శ్రీనివాస్ యోగా ఆసనాలు, వ్యాయామాలు పట్ల అవగాహన కలిగించి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ ఎఇలు కెవివి.సత్యనారాయణ, పవన్, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న బండారు

## 300 మందికి దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపేట

ముక్కోటి ఏకాదశి, ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ పురస్కరించుకుని రాకుర్తి వారిపాలెం గ్రామంలో అదే గ్రామానికి చెందిన కురస నాగభూషణం(చిన్న) దంపతులు ఆదివారం ఉదయం హనుమద్ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధన నిర్వహించారు. ముందుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు సత్యానందరావు ని ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా 300 దుప్పట్లను ఆయన చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బి.వెంకట కుమార్, మాజీ సర్పంచ్‌లు సరేళ్ళ సరిత, జక్కంశెట్టి చంటి, ఎంపిటిసి సభ్యుడు రెడ్డి శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్ఆర్‌పిఎస్ అధికార ప్రతినిధిగా రాజేష్

ప్రజాశక్తి-మామిడికుదురు

ఎమ్ఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు కొత్తపేట మండలం ఖండ్రిగలో జరిగిన సమావేశంలో నేదునూరి రాజేష్ మాదిగను ఎమ్ఆర్‌పిఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా ఎన్నుకున్నారు. మామిడికుదురు మండలం పెదపట్నం రాజేష్ స్వగ్రామం. ఆయన ఎన్నికపై పలువురు ఎమ్ఆర్‌పిఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

.రమేష్ సత్కరిస్తున్న సర్పంచ్ బుల్లియ్య, వార్డు సభ్యులు

## ఎస్ఐ కొలువు సాధించిన రమేష్‌కు అభినందన

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గోపవరానికి చెందిన తాళ్ల రమేష్ ఎస్ఐ పరీక్ష ఫలితాల్లో ఎస్ఐ ఉద్యోగానికి అర్హత సాధించాడు. ఆదివారం గోపవరంలో ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన రమేష్ ను అతని తల్లి దండ్రులు మణి రాంబాబులను సర్పంచ్ కుంచే బుల్లియ్య అభినందించారు .రమేష్‌ను, అతని తల్లిదండ్రులను బుల్లియ్య దుశ్శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

రమేష్‌ను అభినందించిన వారిలో ఎంపిటిసి సభ్యుడు కొంకి ఏడుకొండలు, పంచాయతీ వార్డు సభ్యులు ములపర్తి కనకదుర్గ, ఉగ్గన్న, మధుర వెంకటేశ్వరరావు, మాదే సాహెబ్, నల్లా రెడ్డి రత్నం, దోనిపాటి సోమరాజు, నెల్లి యాకోబు, నల్లా రాంబాబు, మాదే శ్రీను, వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.

## మాజీ ఎంపీ కుమార్తె సత్యశ్రీ టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-అమలాపురం/ ఉప్పలగుప్తం

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన సత్యశ్రీ

ఉప్పలగుప్తం మండలం గోపవరానికి చెందిన అమలాపురం మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చి మహేశ్వరరావు పెద్ద కుమార్తె పాము సత్యశ్రీ ఆదివారం మంగళగిరిలో టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరారు. ఆమె పి గన్నవరం నియోజకవర్గం అసెంబ్లీ టీడీపీ టికెట్ ఆశిస్తున్నట్లు సమాచారం. ఆమె భర్త సంపత్ ఐఎఎస్ అధికారి. ప్రస్తుతం మేఘాలయ రాష్ట్ర హెల్త్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని బలోపేతం చేసి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా చంద్రబాబు సూచించినట్టు సత్యశ్రీ తెలిపారు. కార్యక్రమంలో బుచ్చి మహేశ్వరరావు తో పాటు పార్టీ నాయకులు అచ్చెం నాయుడు, రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ ఎంఎల్ఎలు అయితాబత్తుల ఆనందరావు, బండారు సత్యానందరావు తదితరులు ఉన్నారు.

# శిథిలావస్థలో బోడిపాలెం వంతెన

## భారీ వాహనాలను నిలిపివేయాలని కోరుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

బోడిపాలెం వంతెన శిథిలావస్థలో వుందని తెలిసినా ప్రతి నిత్యం వందలాది లారీలు 40-50 టన్నుల మట్టి లోడ్ తో ఇటుక బట్టీలకు వెళుతూ వుంటాయి...ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కపిలేశ్వరపురం మండలం లంక గ్రామాల సమీపంలో ఉన్న బోడిపాలెం వంతెన శిథిలావస్థకు చేరుకుంది. బ్రిటిష్ కాలంలో నిర్మించిన ఈ వంతెన గతకాలం నుండి పాలకులు, అధికారులు శిథిలావస్థలో ఉన్న వంతెన నిర్మిస్తామని అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారె తప్ప సంబంధిత అధికారులు ఇంతవరకు వంతెన నిర్మాణ పనులు చేపట్టలేదు. కేదార్ లంక, వీధి వారి లంక, నారాయణ లంక గ్రామస్థులు ప్రతి నిత్యం ఏ చిన్న పనికైనా కొత్తపేట, రావులపాలెం, అమలాపురం వంటి ప్రాంతాలకు వెళ్లాలంటే ఈ వంతెనే ఆధారం. ఈ వంతెన కూలి పోతే తమ పరిస్థితి ఏంటని లంక గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రహదారులపై అతి వేగంతో భారీ వాహనాలు వెళ్లడం వల్ల వృద్ధులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏ క్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేదార్లంక గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి, పోలీస్ రెవెన్యూ అధికారులు దీనిపై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని అధికారులను లంక గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన వంతెనపై అధిక లోడుతో వస్తున్న మట్టి లారీ

### ఎంఎల్‌సి దృష్టికి తీసుకువెళ్లాం

కేదార్లంక గ్రామ సర్పంచ్ బోడిపాలెం వంతెన శిథిలావస్థలో ఉండడం వాస్తవమే. అయితే ఈ వంతెన సమస్యపై ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు దృష్టికి తీసుకు వెళ్లాం. త్వరలో వంతెన నిర్మాణానికి ప్రతి పాదనలు పంపించి నిధులు మంజూరు అయిన వెంటనే వంతెన నిర్మాణానికి చర్యలు చేపడతామని ఎంఎల్‌సి తోట హామీ ఇచ్చారు. -వీధి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్

## నేరాలు ఘోరాలు

### గాయపడిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం పట్టణం గాంధీనగర్ కు చెందిన కుంపట్ల లక్ష్మణ నరసింహారావు(63) ప్రమాదవశాత్తు ఇటీవల మేడపై నుంచి పడిపోయాడు. గతంలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేసిన ఆయన కాకినాడ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ ఆదివారం మరణించారు. అతని ఇంటి వెనుక వైపు ఉన్న భవనంలోని 1వ అంతస్తులో సీతాఫలం కోస్తుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుంచి కిందపడి తలపై తీవ్ర రక్తస్రావమైంది. వెంటనే అతడిని చికిత్స నిమిత్తం అమలాపురంలోని శ్రీనిధి ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని మెడికోవర్ ఆసుపత్రిలో చేర్పించారు. పట్టణ పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### స్తంభాన్ని ఢీకొన్న ట్రావెల్ బస్సు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఎదురుగా వస్తున్న లారీకి తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్‌స్తంభాన్ని ట్రావెల్ బస్సు ఆదివారం ఢీకొంది. వివరాలు ఇవి.. విశాఖపట్నం గాజువాక స్టీల్ ప్లాంట్ వాసులు విహార యాత్రకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం మండలంలోర్యాలీ జగన్మోహిని కేశవ స్వామిని దర్శించుకునేందుకు వచ్చారు. ఈ సమయంలో ఎదురుగా వస్తున్న లారీకి సైడ్ ఇచ్చేందుకు రోడ్డుకి సైడ్‌కి బస్సు వచ్చింది. అయితే అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని బస్సు ఢీకొంది. దీంతో స్తంభ విరిగిపోయి 33 కెవి.వైర్లు తెగిపడి బస్సును తాకాయి. దీంతో మంటలు చెలరేగడంతో బస్సులో ఉన్నవారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. ఈ సమయంలో విద్యుత్ సరఫరా అయ్యే ఇన్‌పుట్ వైరు తెగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో ఉన్న 50 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

### పేకాడుతున్న నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

మండలంలోని వేట్లపాలెం గ్రామం మంగయ్యమ్మ కాలనీలో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేయడంతోపాటు వారి నుంచి రూ.23,070 నగదు స్వాధీనం చేసుకున్నట్లు సామర్లకోట సిఐ సురేష్ చెప్పారు. రాబడిన సమాచారం మేరకు ఆదివారం వేకువజామున తన సిబ్బందితో కలిసి ఆకస్మికదాడులు నిర్వహించి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిని సోమవారం కోర్టుకు తరలిస్తామన్నారు.

### పంటబోదెలోకి దూసుకెళ్లిన లారీ


ప్రమాదానికి గురైన లారీ

ప్రజాశక్తి - గోపాలపురం

నేషనల్ హైవేపై వెళుతున్న లారీ అదుపుతప్పి పంట బోదెలోకి దూసుకుపోయింది. ఈ ఘటన ఆదివారం తెల్లవారుజామున కరిచర్లగూడెం శివారులో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖ నుంచి నాగపూర్‌కు ఐరన్ లోడ్‌లో లారీ వెళ్తోంది. లారీ మండలంలోని కరిచర్లగూడెం శివారు ఓంకార్ ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ సమీపానికి వచ్చేసరికి అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. ఈ ఘటనలో లారీ క్యాబిన్ నుజ్జునుజ్జు అయ్యింది. డ్రైవర్ కేబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. సుమారు మూడు గంటల పాటు అవస్థలు పడ్డాడు. పోలీసులు అతన్ని కాపాడి 108లో గోపాలపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అక్కడ నుంచి రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాడు. కేబిన్‌లో డ్రైవర్‌తో పాటూ మరో ఇద్దరు ఉన్నారు. వారు గాయాలతో బయటపడ్డారు.

### వెంకటేశ్వరరావుకు పితృవియోగం

ప్రజాశక్తి - మామిడికుదురు

సత్యనారాయణమూర్తి

మామిడికుదురు మండల ప్రజాశక్తి విలేకరి ఏడిద వెంకటేశ్వరరావుకు పితృ వియోగం కలిగింది. ఆయన తండ్రి ఏడిద సత్యనారాయణ మూర్తి(92) శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతికి ప్రజాశక్తి రాజమహేంద్రవరం ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాసరావు, జిల్లా కన్వీనర్ ఎన్.పావనమూర్తి, డెస్క్‌ఇన్‌ఛార్జి ఎస్.విశ్వనాథ్ సంతాపం తెలిపారు. అలాగే మండలంలో వివిధ పత్రికల విలేకర్లు, పలువురు నాయకులు సత్యనారాయణమూర్తి మృతికి సంతాపం తెలిపారు.

### విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి

ప్రజాశక్తి - కడియం

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మతి చెందిన ఘటన శనివారం మండలంలోని కడియపుసావరంలో చోటు చేసుకుంది. కడియం పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని దుళ్లకు చెందిన పిచ్చుక వీరనాగవరప్రసాద్(29) తాపీ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కడియపుసావరంలో ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా ఇనుప ఊచను పైకి ఎత్తుతుండగా సమీపాన గల విద్యుత్ తీగలకు తాకింది. దీంతో విద్యుదాఘాతానికి గురైన ప్రసాద్ కుప్పకూలిపోయాడు. వెంటనే అతన్ని కడియం సిహెచ్‌సికి తరలించారు. అప్పటికే ప్రసాద్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. మతుడికి భార్య ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మతుడి తండ్రి పిచ్చుక వీరభద్రరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

### 27న అన్న సమారాధన

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మెయిన్ సెంటర్లో శ్రీవల్లి సుబ్రహ్మణ్య స్వామి ప్రాంగణంలో భక్తులు ఆర్థిక సహకారంతో 27వ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వాహకులు ఆళ్ల హరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగల్లు నేలటూరు మీనా నగరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొనున్నారు.

## ఏరియా ఆసుపత్రిలో అదనపు పడకలు ప్రారంభం

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రారంభిస్తున్న మంత్రి వేణు, పాల్గొన్న ఎంపిపి

రామచంద్రపురం పట్టణం లో గల ఏరియా హాస్పిటల్ లో అదనపు పడకలను రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ఆదివారం ప్రారంభించారు. దీనితో 150 పడకలుగా ఏరియా ఆస్పత్రి అభివద్ధి చెందిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంసెట్టి శ్రీదేవి, మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా రామకృష్ణ

ప్రజాశక్తి -మామిడికుదురు

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా మంచాల రామకృష్ణ ఆదివారం నియమితులయ్యారు. దొడ్డవరం ఆయన స్వగ్రామం. తనకు పదవి రావడానికి కృషి చేసినటువంటి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## గనిపోతురాజు ఉత్సవాలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న గని పోతురాజు ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద ఏర్పాట్లను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు తనయుడు తోట పథ్వీరాజ్, ఎంపిపి ఉండమట్ల వాసు, గని పోతురాజు ఆలయ చైర్మన్ కూసు అబ్బులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సుమారు రూ.6 లక్షలతో అభివద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, అద్దంకి రమణగారు, డా:డి.రామారావు గానిశెట్టి సత్తిబాబు పాల్గొన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-అమలాపురం

శిక్షణ తీసుకుంటున్న మహిళలతో ఎంపీ అనురాధ

అల్లవరం మండలంలోని తుమ్మలపల్లి గోడిలంక గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచితకుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాన్ని అమలాపురం ఎంపీ చింతా అనురాధ ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ అక్కడ మహిళలతో మాట్లాడి శిక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. మంచి వత్తిని ఎంచుకున్ననందుకు వారిని అభినందించి, శిక్షణను బాగా పూర్తిచేసుకొని, తమ సొంత సజనాత్మకతను జోడించి అందరూ బాగా రాణించాలని ఆకాక్షించారు. మహిళల స్వయం ఉపాధికి, సాధికారతకు కుట్టు మిషన్లు మెరుగైన సాధనాలని చెబుతూ, ఏ విధమైన సమస్యలు కలిగినా తనను సంప్రదించవలసిందిగా తెలియజేశారు.

## సాయం చేయడంలోనే సంతృప్తి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

వృద్ధులకు చీర, దుప్పట్లు అందజేస్తున్న రామకృష్ణ

పేదలకు సహాయపడటంలోనే సంతృప్తి కలుగుతుందని వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ (ఎడి)రామచంద్రపురం ఒ.రామకృష్ణ అన్నారు. గురజాపు లంక గ్రామంలో పీపుల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కన్నిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 40 మంది వృద్ధులకు చీర, దుప్పట్లను ఆదివారం రామకృష్ణ దంపతులు సమకూర్చారు. ఈటిని వారు వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని నిస్సాహస్థితిలో ఉన్న పేదలకు అందించేందుకు తాము ఎప్పుడు సిద్ధమేనన్నారు. అనంతరం రామకృష్ణ దంపతులను ఆర్గనైజేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు యన్.రాంజీ అరుణ్ కుమార్ సిహెచ్ శ్రీనివాసరావు యమ్ శివ కుమార్ మరియు గ్రామస్తులు ఎం సుబ్బారావు కె సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## యానాం వార్తలు

### నేడు యానాంలో పర్యటించనున్న కేంద్రమంత్రి

ప్రజాశక్తి - యానాం

కేంద్ర సంక్షేమ పథకాలను ప్రచారం చేసేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్రలో కేంద్రమంత్రి మురుగన్, పుదుచ్చేరి రాజ్యసభ సభ్యులు సెల్వ గణపతి, పుదుచ్చేరి స్పీకర్ ఆర్ సెల్వం, పుదుచ్చేరి కలెక్టర్ వల్లవన్‌లు పాల్గొంటున్నట్లు ఆర్‌ఎఒ మునిస్వామి తెలిపారు. సోమవారం యానాంలో పర్యటించి పలు కార్యక్రమాలలో పాల్గొంటారని తెలిపారు. స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో స్థానిక ఫెర్రీ రోడ్లో ఉన్న జిఐపిఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సభలో పుదుచ్చేరి నుంచి వచ్చే ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు.

నివాళులర్పిస్తున్న ఆర్‌ఎఒ మునిస్వామి,ఇతరులు

### రామస్వామికి ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

పెరియార్ ఇవి రామస్వామి వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎఎస్ఐ రమణమూర్తి, కెఎల్‌వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిఎస్ స్కూల్లో విద్యార్థినుల డ్యాన్స్

### ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పబ్లిక్ స్కూల్ లో క్రిస్టమస్ వేడుకలు నిర్వహించారు. క్రీస్తు జననం సన్నివేశాన్ని ప్రదర్శించారు. అనంతరం విద్యార్థినుల డ్యాన్సులతో, పాటలతో అందరినీ అలరించారు. ఈ వేడుకలలో ఎంపిఎస్ విద్యాసంస్థల కరెస్పాండెంట్ సెక్రటరీ వల్లూరి చిన్నారావు, కాలేజ్ ప్రిన్సిపాల్ దేవళ్ళ సాయి గంగాధర్, స్కూల్ ప్రిన్సిపల్ గణేష్ , విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేతర సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### నేడు 'స్పందన' రద్దు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ఈ నెల 25న రద్దు చేశారు. క్రిస్మస్ సెలవుదినం సోమవారం కావడంతో 'స్పందన' రద్దు చేసి నట్లు ఆర్‌డిఒ కార్యాలయ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

IN THE COURT OF I ADDL. SENIOR CIVIL JUDGE: KAKINADA
I.P.NO.42/2023
Between:
**Kadiyala Nagavalli**, W/o. Khaja Mohammad Najeeruddin, D/o. Kadiyala Ganni Raju, aged 46 years, D.No.11-141, Drivers Colony, Toorangi Village, Kakinada Rural Mandal ...Petitioner
And
**B.B.N. Singh** & 4 Others ...Respondents
**To Respondents:**
**1) B.B.N. Singh**, S/o. Subbu Singh, aged 58 yrs., D.No.57-7-18, Nookalamma Gudi Veedhi, Opp. Jagannaickpur, Kakinada Urban.
**2) Jami Santhi Raju**, S/o. Satyanarayana, aged 43 yrs., D.No.11-137, Pagadalapeta, Yanam Road, Toorangi, Kakinada Rural.
**3) Geddada Durga Devi**, W/o. Srinivas, aged 42 yrs., D.No.2-285, Road No.14, Adarsha Nagar, Cheediga Village, Kakinada Rural.
**4) Osupalli Danayya**, S/o. late Danayya, aged 50 yrs., D.No.11-316, Pagadalapeta, Toorangi Village, Kakinada Rural.
**5) Vitthanala Satyanarayana**, S/o. Achharao, aged 56 yrs., D.No.1-5, Ramalayam Street, P.Venkatapuram, Panduru.
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున సదరు పిటిషన్‌లో చూపించిన రెస్పాండెంట్స్ మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టువారి ఎదుట ది.**02-01-2024** తేదీన ఉదయం **10.30** ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
**K.V.V.S.N.MURTHY**
**V. PAVANI, Advocate**
D.No.52-1-66, Narasimha Road
Near Annammaghati Centre
Jagannaickpur, Kakinada - 2
Cell: 9949394515

## ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు అవసరం

ప్రజాశక్తి- కడియం

ఆరోగ్య విషయంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, జీవన విధానంలో మార్పులు కారణంగానే అనేక రోగాలు మనిషిని చుట్టుముడుతున్నాయని వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. వైసిపి రూరల్ సోషల్ మీడియా కో-కన్వీనర్ సాకా సురేష్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం కడియంలో బొల్లినేని హాస్పిటల్, సాయిరాం డెంటల్ హాస్పిటల్, ఇంప్లాంట్ సెంటర్ సంయుక్తంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. దీన్ని చందన ప్రారంభించి మాట్లాడారు. సురేష్ గత కొన్నేళ్లుగా పుట్టినరోజున ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నార. ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తొలుత సురేష్ పుట్టిన రోజు కేక్‌ను కట్ చేసి పంచారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గిరజాల బాబు, స్టాలిన్, తాడాల చక్రవర్తి, బట్టు చిన్ని, దాసరి శేషగిరి, కామేష్, పుట్టుకూరి శైలజ, గుత్తుల వాసు, సర్కార్ భాషా, కుసునూరి బాబులు, తిరుమలశెట్టి శ్రీను, దంగుడుబియ్యం మూర్తి, బొల్లినేని హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు సాయం చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - చాగల్లు

కొవ్వూరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పేదలకు తమ వంతు సాయం అందించడమే లక్ష్యమని మల్లిపూడి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మల్లిపూడి ధనరాజు తెలిపారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం చాగల్లు మండలం, చిక్కాల, చిక్కాలపాలెం గ్రామాల్లో 15 నిరుపేద కుటుంబాలకు 15 కేజీల చొప్పున బియ్యాన్ని అందించారు. సర్పంచ్ కొయ్యా మణి, ఎంపిటిసి సభ్యులు పెదపాటి రాజు, పిల్లి తిరుమలరావు, గ్రామస్తులు కోడి యెస్సయ్యా, నూతంగి బాబురావు ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ దుర్గ, సుబ్బలక్ష్మి, గ్రామస్తులు మడతల నాగశ్వరావు, శ్రీను, బాలకృష్ణ, పాల వెంకటకృష్ణ, వడ్డి రామకృష్ణ, పండు, పెద్దిరాజు, వి.చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చప్పిడివారిపాలెంలో అగ్ని ప్రమాదం

- బాధితులకు సాయం అందజేసిన 'గుడ్‌సీడ్', సర్పంచ్

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయిన ఇల్లు

నడిపూడి పంచాయతీ పరిధిలోని చప్పిడి వారి పాలెం లో శనివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకు ఇల్లు దగ్ధమైంది. గ్యాస్ సిలిండర్ లీక్ అవడంతో దొండపాటి లావరాజు కు చెందిన తాటాకిల్లు కాలిపోయింది. అమలాపురం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో బాధితుల విలువైన వస్తువులు, మోటారు సైకిల్ కాలిపోయి సుమారు రూ. 4 లక్షలు నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

### దుస్తులు, వంట సామగ్రి అందజేత

అగ్ని ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకులు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు బాధిత కుటుంబానికి సాయం అందించారు. ఆదివారం గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబానికి దుస్తులు, వంట సామగ్రి, నిత్యవసర వస్తువులు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన నాని, ఉప సర్పంచ్ కాట్రు వసంత కుమార్, వాసంశెట్టి భానోజీ, ఫౌండేషన్ సభ్యులు గంటా లక్ష్మీప్రసాద్, కుంచే వెంకటేశ్వరరావు, మనోజ్ కొంకి, పరమట రాజేష్, కుంచే అర్జున్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ చెల్లుబోయిన నాని లోవరాజు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, నిత్యావసర సరుకులు అయిన రైస్ ప్యాకెట్, బట్టలు ,కూరగాయలు, కిరాణా అందజేశారు. కార్యక్రమంలో ఎఎంసి మాజీ ఛైర్మన్ బొక్కా ఆదినారాయణ, గ్రామ కార్యదర్శి అనంత లక్ష్మి, వార్డు సభ్యులు ములపర్తి కనకదుర్గ, విఆర్ఒ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సహాయం అందజేస్తున్న గుడ్‌సీడ్ సభ్యులు

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A.546/2023 in O.S.94/2015
Between:
**Darbe Sundar** ...Petitioner/Plaintiff
And
**Jetty Annapurna And Others** ...Respondents/Defendants
To.
**Kola Satya Gowri,**
D/o.Late Satyanarayana, R/o.D.No. 45-44-17, Ambedkar Nagar, Rajamahendravaram, E.G.Dist. ...6th Respondent/Defendant
పై నంబరు గ్రంథములో 6వ రెస్పాండెంటు / ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున ది.**09-01-2024** సం॥రం తేదీన ఉదయం గం.**10.30** ని॥లకు మీరు స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరు అయ్యి సదరు పై గ్రంథములో మీ ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిఎడల సదరు గ్రంథము మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి జి.వి.రామలక్ష్మి, అడ్వకేట్స్
25-12-2023 రాజమండ్రి.

## 'నాగజాతీయుల మాతృభాష ఏది' గ్రంథం ఆవిష్కరణ

ప్రజాశక్తి - కాకినాడ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న స్వరూపరాణి తదితరులు

భారతీయ బౌద్ధ మహా సభ (బిఎస్ఐ) కాకినాడ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన బౌద్ధ సదస్సులో ప్రముఖ పరిశోధనాత్మక రచయిత వజ్రపు సాంబమూర్తి రచించిన 'నాగజాతీయుల మాతృభాష ఏది' అనే గ్రంథాన్ని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చల్లపల్లి స్వరూపరాణి ఆవిష్కరించారు. గ్రంథాన్ని సంక్షిప్త పరిచయం చేశారు. డాక్టర్ వైఎస్ఆర్ వైద్య విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి, స్నేహ హాస్పిటల్ అధినేత డాక్టర్ రామ్ స్వరూప్‌జవహర్, ఎ.రామేశ్వర రావు, జనచైతన్య మండలి వ్యవస్థాపకులు పెయ్యల పావన్‌ప్రసాద్, బిఎస్ఐ అధ్యక్షులు జీ.శ్రీరాములు, ట్రెజరర్ పి.రాంప్రసాద్, మనిసింగ్, సాంబమూర్తి కుమార్తె అనిల, శరత్ బాబు, బొజ్జా అశోక్ తదితరులు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగిరెడ్డికి ఘన నివాళి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామ నాటక పరిషత్ వ్యవస్థాపకులు నాగిరెడ్డి సత్యనారాయణ వర్ధంతి కార్యక్రమాన్ని హసన్‌బాద లో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమం పరిషత్ కార్యదర్శి వై.సరోజ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై.సరోజ, బుర్రకథ కళాకారులు వేమవరపు రాంబాబు తదితరులు పాల్గొని దివంగత నాగిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళారంగానికి నాగిరెడ్డి సత్యనారాయణ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ద్రాక్షారామ నాటక కళా పరిషత్ అధ్యక్షులు, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, పరిషత్ సభ్యులు బొల్లం సత్తిరాజు, కోటిపల్లి వెంకటరమణ, చోడిశెట్టిపాండురంగారావు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్‌కు ఎంఎల్‌ఎ చిర్ల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-కొత్తపేట

వాలంటీర్ మాధవానంద స్వామిని పరామర్శిస్తున్న ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి

కిడ్నీ , లివర్ సంబంధిత తీవ్ర అనారోగ్యానికి గురైన వాలంటరీకి కొత్తపేట ఎంఎల్‌ఎ చిర్ల జగ్గిరెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. రాజమహేంద్రవరం సాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నందు చికిత్స పొందుతున్న కొత్తపేట మండలం పలివెల గ్రామ వాలంటీర్ రావి మాధవానంద స్వామిని ఎంఎల్‌ఎ జగ్గిరెడ్డి ఆదివారం పరామర్శించారు. వాలంటీర్‌కు చికిత్స నిమిత్తం రూ.40 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని మెరుగైన వైద్యం అందే విధంగా డాక్టర్లతో మాట్లాడానని ఎంఎల్‌ఎ తెలిపారు. ఆయన వెంట కె.నాగిరెడ్డి, ఎంపిపి మార్గాన గంగాధర్‌రావు, ముసునూరి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ఒరిజినల్ దస్తావేజు పోయినది
తూర్పు గోదావరి జిల్లా తాళ్ళపూడి మండలం మలకపల్లి గ్రామ కాపురస్తుడైన కొడమంచిలి బోబ్ గారి కుమారుడైన విజయ్ కుమార్ అను నా పేరున ది. 30-03-2013 తేదీన నా తండ్రి గారు తాళ్ళపూడి మండలం వేగేశ్వరపురం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోన 936/2013తో రిజిస్టర్ చేయించిన ఒరిజినల్ దస్తావేజు తీసుకొని ది. 18-12-2023వ తేదీన తాళ్ళపూడి లో గల స్టేట్ బ్యాంకుకు వెళ్ళు చుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఈ దస్తావేజు దొరికినవారు క్రింది చిరునామాకు సమాచారం అందించవలసిందిగా కోరుచున్నాము.
కొడమంచిలి విజయ్ కుమార్,
తండ్రి బోబ్, డోర్ నెం: 5/82,
మలకపల్లి. సెల్: 9948582229

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.94/2023, E.P.64/2017
O.S.263/2012
Between:
పిటీషనరు / DHr :
శ్రీ విజయదుర్గ ఫైనాన్స్, నిడదవోలు.
Rep by its మేనేజింగ్ పార్టనర్,
శ్రీ కొణిజేటి వెంకట సుబ్బారావు,
S/o.బాలకొండయ్య, హిందు, పురుషుడు బిజినెస్, R/o.D.No.7-1-5/1, గణపతి సెంటర్, నిడదవోలు, తూ.గో.జిల్లా NDDJCJC Limits.
Vs
రెస్పాండెంట్లు / JDrs :
1.గుంటూరు సామ్రాజ్యం
2.గుంటూరు సత్యనారాయణరెడ్డి
3.గుంటూరు శ్రీనివాసులు రెడ్డి
4.గుంటూరు తిరుమలరెడ్డి
To.
**4వ రెస్పాండెంటు:** గుంటూరు తిరుమలరెడ్డి, S/o.సత్యనారాయణరెడ్డి, ప్రైవేటు ఎంప్లాయి, కుమ్మర్ల వీధి, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా.
పై నెంబరు పిటిషనులో చనిపోయిన 1వ రెస్పాండెంటు స్థానే ఆమె వారసులుగా 4వ రెస్పాండెంటుకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ 4వ రెస్పాండెంటు నోటీసు తీసుకొని ఉండలేదు. కాబట్టి పై నెంబరు పిటిషనులో 4వ రెస్పాండెంటుకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టు వారి ఎదుట ది.**4-1-2024** తేదీన ఉదయం గం.10.30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున పిటిషను తీర్మానించ బడునని యందుమూలముగా మీకు తెలయజేయడమైనది.
ఎస్.సుబ్బారావు
కొవ్వూరు. అడ్వకేట్, కొవ్వూరు.
తేది.18-12-23 సెల్: 9492917811

IN THE COURT OF THE VI ADDL. DISTRICT JUDGE :: KAKINADA
G.O.P. No. 77 / 2023
(Being Minor, rep. by their mother and natural gaurdian
Smt. Srungavarapu Vijay Krishna)
Between:
**Smt. Srungavarapu Vijaya Krishna,** W/o. Late Ravi Kumar, aged 44 yrs., Housewife, D.No.5-15-55/1, Ward No.16, Durgadas Street, Tuni - 533401, Kakinada District
(In the matter of minors
**(1) Srungavarapu Divyans**, S/o. Late Ravi Kumar, aged 16 yrs., Student, D.No.5-15-55/1, Ward No.16, Durgadas Street, Tuni - 533401, Kakinada District
**(2) Kum. Srungavarapu Sai Dharan**, D/o. Late Ravi Kumar, aged 14 yrs., Student D.No.5-15-55/1, Ward No.16, Durgadas Street, Tuni - 533401, Kakinada District ...Petitioner
and
**Nil** ...Resondent
పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమారుడు మరియు కమార్తె (1) Srungavarapu Divyans, (2) Srungavarapu Sai Dharan మైనర్లు అయినందున పిటిషనర్ Smt. Srungavarapu Vijaya Krishna గార్డియన్ అయి ఉండి, సదరు మైనర్లకు చదువు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిలో 2/4వ వంతు అమ్ముట కొరకై 3వ పార్టీ అత్తిలి శ్రీరామ్, S/o. ప్రభాకర రావు గారు కొనుగోలు చేయుటకు ముందుకు వచ్చి అగ్రిమెంటు కుదుర్చుకొని యున్నందున పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున పైన తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**11-01-2024** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియ జేయవలెను.
**SCHEDULE:** Kakinada District, Kakinada Rural Mandal, Samalkota Sub-Registry, Thimmapuram Grampanchayat, Thimmapuram Village, vacant site to an extent of 308 sq.yds. or 258.72 sq.mtrs., covered by R.S. No.346/3 & Patta No.411, bounded and measured as follows:
**East:** 41.6 ft. - Land of Jiyyana Subbayamma & others, **West:** 44.6 ft. - Land of Sunkara Venkata Ramana (Road), **South:** 64½ ft - Site sold by vendor to Srungarapu Srinivasu, **North:** 64½ ft - Layout Plots in L.P. No. 34/98. Within the above said boundaries, common ways, water sources with all easementary rights etc.
**వేగుళ్ళ వెంకటరమణ మూర్తి,**
**వేగుళ్ళ భువనేశ్వరి, అడ్వకేట్స్**
**డో.నెం.9-4-4, గాంధీనగర్, కాకినాడ**
**సెల్: 9866033899**